

26 నుంచి గ్రూప్-2 పరీక్షలపై అవగాహనా సదస్సులు



ప్రజాశక్తి - పాలకొల్లు

ఈ నెల 26, 27, 28 తేదీల్లో గ్రూప్-2 పోటీ పరీక్షలపై అభ్యర్థులకు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు పాలకొల్లు ఆర్కె స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రామప్రసాద్ చెప్పారు. గురువారం తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ త్వరలో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని వివరించారు. స్థానిక తహాశీల్దార్ కార్యాలయం సమీపంలో తమ సంస్థ వద్ద ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రూప్-2 సాధించాలని ఉత్సాహపడే అభ్యర్థులు దీన్ని వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో రిసోర్స్‌పర్సన్ మాణిక్యాలరావు పాల్గొన్నారు.

తాగునీటి చెరువు వద్దు.. చేపల చెరువే ముద్దు..!



సీతారామపురం అగ్రహారంలో తాగునీటి చెరువు పక్కన తవ్వుతున్న చేపల చెరువు

కలిదిండి మండలం ఎస్ఆర్‌పి అగ్రహారంలో తాగునీటి చెరువు పక్కన చేపల చెరువు తవ్వకం

తాగునీటి వనరులను కాపాడుకునేందుకు జనం పోరుబాట

నిలదీస్తున్న గ్రామస్తులపై అక్రమ కేసుల బనాయింపు

కోర్టు స్టే ఉన్నా అధికార బలంతో ముందుకు

ఎంఎల్ఎ కనుసన్నల్లోనే అంతా అంటూ విమర్శలు

డెల్టాలో తాగునీటి వనరులన్నీ కలుషితమైపోయాయి. గుక్కెడు నీళ్ల కోసం జనం పాట్లు వర్ణనాతీతంగా మారాయి. ఆక్వా చెరువుల కాలుష్య నీటితో కేన్సర్, కిడ్నీ సమస్యలు జనాన్ని వెంటాడుతున్నాయి. దీంతో మా గ్రామంలో ఉన్న ఒక్క తాగునీటి చెరువునీ దెబ్బ తీయొద్దంటూ కలిదిండి మండలం ఎస్ఆర్‌పి అగ్రహారం ప్రజలు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. చెరువు తవ్వకూడదని కోర్టు స్టే ఉన్నా అధికార బలంతో ముందుకు సాగుతున్న నాయకులను అడ్డుకోకుండా అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితం కావడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

నిబంధనలకు విరుద్ధంగా సాగించిన చేపల చెరువుల తవ్వకాలతో డెల్టా ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం అల్లాడుతున్నారు. ఇక అక్కడక్కడా మిగిలి ఉన్న తాగునీటి చెరువులను సైతం ధ్వంసం చేసేందుకు అడ్డగోలుగా చేపల చెరువుల తవ్వకాలకు అధికార పార్టీ నాయకులు పూనుకున్నారు. కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం సీతారామపురం అగ్రహారంలో నెలకొన్న పరిస్థితే అందుకు ప్రత్యక్ష నిదర్శనం. ఎస్ఆర్‌పి అగ్రహారంతోపాటు చుట్టుపక్కల ఉన్న కట్టావారిపాలెం, పరసావానిపాలేనికి చెందిన మూడు వేల మందికి ఉపయోగపడే ఏడెకరాల తాగునీటి చెరువు అది. అక్కడ ఉన్న పంపుల ద్వారా వచ్చే నీటిని తాగునీటికి, చెరువులో నీటిని రోజువారీ అవసరాలకు అక్కడి ప్రజలు ఉపయోగించుకుంటున్నారు. తాగునీటి చెరువులకు సమీపంలో చేపల చెరువులు తవ్వకూడదని నిబంధనలు ఉన్నాయి. అధికార పార్టీ నాయకుల అండతో కొంతమంది నిబంధనలు తుంగలో తొక్కి తాగునీటి చెరువు పక్కనే 30 ఎకరాల్లో చేపల చెరువు తవ్వేందుకు పూనుకున్నారు. దీన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆందోళనకు దిగి తహశీల్దార్‌కు సైతం వినతిపత్రం అందించారు. చేపల చెరువు తవ్వకం నిలుపుదల చేయాలని కోర్టు స్టే సైతం ఇచ్చింది. అయినప్పటికీ చేపల చెరువు తవ్వి తీరుతామన్నట్లు చెరువు తవ్వకందారులు వ్యవహరిస్తున్నారు. ఇదంతా స్థానిక ఎంఎల్ఎ అండతోనే జరుగుతుందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చేపల చెరువుతవ్వకం వద్దంటూ ఆందోళనకు దిగిన గ్రామస్తులపై అక్రమ కేసులు బనాయించి దారికి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామస్తుల మధ్య చిచ్చుపెట్టి తమ చేపల చెరువు తవ్వకం పని పూర్తి చేయాలనే దుర్మార్గపు ఆలోచనలు సైతం చేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. చేపల చెరువు పూర్తయితే ఏడెకరాల తాగునీటి చెరువు పూర్తిగా కలుషితం కానుంది. భవిష్యత్తులో వాడకానికి కూడా నీళ్లు లేకుండా పోనున్నాయి. అదే జరిగితే మూడు వేల మంది ప్రజానీకం పరిస్థితి అత్యంత భయానకంగా మారనుంది.

ప్రేక్షక పాత్రలో అధికారులు

ఎస్ఆర్‌పి అగ్రహారంలో తవ్వుతున్న చేపల చెరువుతో తాగునీటి చెరువు ధ్వంసం అవుతుందంటూ ప్రజలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా అధికారులు ప్రేక్షకపాత్రకు పరిమితమవుతున్నారు. కోర్టు స్టే ఉన్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థంకాని పరిస్థితి నెలకొంది. అధికార పార్టీ నాయకులకు చట్టాలు వర్తించవా అంటూ అంతా ప్రశ్నిస్తున్నారు. తమ గ్రామ సమస్యపై ఆందోళన చేసే ప్రజలపై అక్రమ కేసులు పెట్టడం అత్యంత దారుణమనే చర్చ సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారుల జోక్యం చేసుకుని తాగునీటి చెరువును కాపాడాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి చెరువు పక్కన చేపల చెరువు తవ్వకంపై చర్యలు తీసుకోవాలి

ఎస్.మహంకాళిరావు, సిపిఎం మండల కార్యదర్శి

మండలంలో చాలా గ్రామాల్లో ఇప్పటికే తాగునీటి చెరువులు దెబ్బతిన్నాయి. ఫౌండేషన్ నీరు కొనుగోలు చేస్తేనే గొంతు తడిచే పరిస్థితి ఉంది. తాగునీటి కాలుష్యంతో కేన్సర్, కిడ్నీ వంటి రోగాలు పెరుగుతున్నాయి. ఎస్ఆర్‌పి అగ్రహారంలో తాగునీటి చెరువు పక్కన చేపల చెరువు తవ్వకుండా అధికారులు చర్యలు తీసుకుని తాగునీటి వనరులను కాపాడాలి.

దూసుకొచ్చిన మృత్యువు

వలస కార్మికులను బలిగొన్న అతివేగం

ఆరేడు వద్ద టాటా మేజిక్ ఢీకొని ఛత్తీస్‌ఘడ్‌వాసులు దుర్మరణం

ప్రజాశక్తి - ఉండి

'పొట్ట కూటి కోసం వాళ్లు రాష్ట్రం దాటి ఇక్కడకొచ్చారు. పనికి కుదిరి పదిరోజులైంది. అంతా బాగానే ఉందని ఉదయమే టిఫిన్ చేద్దామని రోడ్డుపైకి రావడమే వారికి శాపంగా మారింది. మృత్యుశకటంలా టాటా మేజిక్ దూసుకొచ్చి రెండు నిండు ప్రాణాలను బలిగొంది. ఈ ఘటన మండలంలోని ఆరేడు గ్రామంలో గురువారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం సుకుమా ప్రాంతానికి చెందిన బీమ పొడియామి (19) ఆరేడు మాజీ సర్పంచి పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు రొయ్యల చెరువుపై పది రోజుల క్రితం కాపలా పనికి చేరాడు. సుకుమా ప్రాంతానికి చెందిన సనేష్ కుమార్ (25)తో కలిసి గురువారం ఉదయం టిఫిన్ చేసేందుకు రోడ్డు మీదకు రాగానే భీమవరం నుంచి ద్వారకాతిరుమల వెళ్తున్న టాటా మేజిక్ అతి వేగంగా వచ్చి వీరిని బలంగా ఢీకొంది. ఆపై ఆ వాహనం పంట బోదెలోకి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పొడియామి, సనేష్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందారు. టాటా మేజిక్‌లోని ఆరుగురు స్వల్పంగా గాయపడ్డారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్, ఆకివీడు సిఐ గీతా రామకృష్ణ, రెవెన్యూ అధికారులు సందర్శించారు. రొయ్యల చెరువు యజమాని పిప్పిరిశెట్టి పోలేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉండి ఎస్ఐ కె.గంగాధర్‌రావు తెలిపారు.



ప్రమాదానికి కారణమైన వాహనం



రోడ్డు మార్జిన్‌లో మృతదేహాలు

రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేనను గెలిపించాలి

ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

ప్రజాశక్తి - తణుకు

రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలంటే జనసేనను గెలిపించాలని ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో జన సైనికులు, వీర మహిళలతో పవన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ జనసేన ఆశయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో అవినీతి పేరుకుపోయిందని, అడ్డగోలుగా దోచుకుంటున్న వారికి జనసేన తగిన బుద్ధి చెబుతుందని అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్, తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్ర, ప్రముఖ నిర్మాత భోగవల్లి ప్రసాద్ పాల్గొన్నారు.



దువ్వ నుంచి తణుకు మధ్య పవన్ రోడ్‌షో

దువ్వ వద్ద ఘనస్వాగతం

అలంపురం నుంచి తణుకు చేరుకున్న పవన్ కళ్యాణ్‌కు దువ్వ గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్రరావు ఆధ్వర్యాన కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అక్కడ నుంచి భారీ ర్యాలీగా కమ్మ కళ్యాణ మండపానికి చేరుకున్నారు.

జిఒ నెం.117 రద్దు చేయాలి

విద్యార్థి సంగ్రామ యాత్రలో ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు సిహెచ్.పావని

ప్రజాశక్తి - తణుకు రూరల్

జిఒ నెం.117ను తక్షణం రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు సిహెచ్.పావని కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన చేపట్టిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర నాలుగో రోజు గురువారం తణుకు పట్టణానికి చేరుకుంది. యాత్ర బృందం బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఎస్‌కెఎస్‌డి కళాశాల, శశి సైకిల్ యాత్రలో పరిశీలించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పావని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్నటు వంటి జాతీయ నూతన విధానం (ఎన్ఇపి) వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ఇపిలో విద్య ప్రయివేటీకరణ, కేంద్రీకరణ, కాషాయీకరణగా మారుతుందని, ఇది విద్యావ్యవస్థకే ప్రమాదకరమని అన్నారు. దేశంలో ఎక్కడా అమలు చేయని ఎన్ఇపిని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం సొంత ప్రయోజనాల కోసం అమలు చేస్తుందని విమర్శించారు. జిఒ నెం.117 తీసుకువచ్చి పాఠశాలలను విలీనం పేరుతో మూసి వేస్తున్నారన్నారు. గత సంవత్సర కాలం నుంచి రాష్ట్రంలో వరుసగా ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తున్నారన్నారు.



సంఘీభావంగా మాట్లాడుతున్న సిఐటియు నేత ప్రతాప్

కిలోమీటర్‌కు వైన్‌షాప్ పెట్టుకోవచ్చుగానీ, పాఠశాల మాత్రం మూడు కిలోమీటర్ల పరిధిలో ఒకటే ఉండాలంటే ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. జిల్లా కార్యదర్శి డి.పెద్దిరాజు మాట్లాడుతూ తణుకులోని ఎస్‌సిఐఎం కళాశాలలో పీజీ కోర్సుల సంఖ్య పెంచి ఈ ప్రాంత ప్రజలందరికీ ఉన్నత విద్యను అందించాలని అన్నారు. జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్రకు సిఐటియు నేతలు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వాసు, ఉపాధ్యక్షులు టి.ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర, శ్రీకాంత్, నవీన్, గణేష్ శివ, వికాస్, విజయ్, ఎస్.కార్తిక్, సాయి, సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్, ఎం.అజయకుమారి, పిఎల్. నరసింహారావు, గార రంగారావు, వీర్రాజు, కృష్ణవంశీ పాల్గొన్నారు.

అక్రమ బదిలీలు రద్దు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి - డిఇఒ కార్యాలయం ఎదుట ఆందోళన

ప్రజాశక్తి - భీమవరం

రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీలు చేపట్టిందని, ఈ బదిలీల్లో కొన్ని అక్రమాలు చోటుచేసుకున్నాయని, అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల జీతాల సమస్యలు, అక్రమ బదిలీలు రద్దు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో డిఇఒ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో అనేక నిబంధనలు పెట్టారని, దీనివల్ల ఉపాధ్యాయులు సొంత ప్రాంతాల నుంచి 70, 80 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ సందర్భంలో అనేక పట్టణ, హెచ్‌ఆర్ఎ పోస్టులు బ్లాక్ చేశారని చెప్పారు. ఈ పోస్టులను తెరిచి అందరికీ అవకాశం ఇవ్వాలని యుటిఎఫ్ ఆధ్వర్యాన నిరసన తెలిపితే కొన్ని మాత్రమే తెరిచారన్నారు. మిగిలిన పోస్టులను ప్రభుత్వం తన అనుయాయులకు కేటాయించిందని ఆరోపించారు. ప్రభుత్వం అక్రమ బదిలీలు చేపట్టి కౌన్సెలింగ్ విధానానికి తూట్లు పొడిచిందని, అక్రమ బదిలీలు తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రోల్ తక్కువగా ఉందనే పేరుతో ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను రద్దు చేశారని చెప్పారు. ఎంఇఒ పోస్టులు ఖాళీగా ఉండగానే ఎంఇఒ-2 పోస్టులు కేటాయించారని ఆక్షేపించారు. అనంతరం డిఇఒకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మార్కండేయులు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నినదిస్తున్న యుటిఎఫ్ నేతలు

ఓటర్ల జాబితా సవరణ డేటా పక్కాగా నిర్వహించాలి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లావ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణలో చేర్పులు, మార్పులకు సంబంధించిన డేటా పూర్తిస్థాయిలో పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ పి.ప్రశాంతి ఎలక్ట్రోరల్ నమోదు అధికారులు, ఎన్నికల సిబ్బందితో జిల్లాలోని ఓటర్ల జాబితా సవరణ చేర్పులు, తొలగింపులు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్ల నమోదు ఫారం-6 ద్వారా, 6ఎ ద్వారా చిరునామా, నియోజకవర్గాల మార్పులు ఫారం-8ఎ, మరణించిన వారి వివరాలు ఫారం-7 ద్వారా తొలగించడం కోసం ఇంటింటి సర్వే కోసం బిఎల్ఒలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తారన్నారు. ఆ క్రమంలో సేకరించి డేటా ఎంట్రీ విషయంలో ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల నమోదు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు వ్యక్తిగత పర్యవేక్షణ బాధ్యతలను చేపట్టాలని స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు కోసం వస్తున్న దరఖాస్తులను పరిశీలించి ఎప్పటికప్పుడు వాటి వివరాలు పోర్టల్‌లో నవీకరించడం, ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించడం చేయాలన్నారు. కొత్తగా యువ ఓటర్ల నమోదు కోసం 18-19 మధ్య వయస్సు ఉన్న వారిని, 17 సంవత్సరాలు వయస్సు దాటిన వారికి ముందస్తుగా ఫారం-6 ను తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాలవారీగా ఓటర్ల జాబితాలను సమీక్షించి తగు సూచనలు అందించారు. జిల్లాలో 2023 జనవరి నాటికి 14,42,469 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జనాభా నిష్పత్తి ఆధారంగా ఓటర్ నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో ఫారం-6 ద్వారా 9,439 దరఖాస్తులురాగా 3,725 పరిష్కరించి నమోదు చేశామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి బూత్‌స్థాయి అధికారుల వరకు దశలవారీగా శిక్షణ తరగతులు నిర్వహించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. బూత్‌స్థాయి అధికారులు ఇంటింటి సర్వే జులై 21 నుంచి ఆగస్టు 21 వరకు చేపట్టి ఓటర్ల నమోదు, తొలగింపు చేపట్టాలన్నారు. ఓటరు జాబితా హేతుబద్ధీకరణ ఉండేలా డ్రాఫ్ట్‌రోల్ సమగ్ర డ్రాఫ్ట్ రోల్ జాబితా ప్రకటన, పునర్విచారణ, ప్రత్యేక ప్రచార ప్రక్రియ, ఇతర కార్యకలాపాల ప్రక్రియకు సంబంధించిన టైమ్‌లైన్స్ మేరకు జాబితా ప్రచురణ చేపట్టాలన్నారు. యువ ఓటర్ల నమోదుకు కళాశాలల్లో విస్తృత ప్రచారం చేపట్టి ఓటు నమోదుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, డిఆర్ఒ కె.కృష్ణవేణి, నరసాపురం సబ్ కలెక్టర్ సూర్యతేజ, ఆర్‌డిఒ దాసి రాజు, నియోజకవర్గ ఎన్నికల అధికారులు జెడ్.వెంకటేశ్వరరావు, వి.ఆదిశేషు, రవికుమార్, ఎ.దుర్గేష్, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, ఎన్నికల సూపరింటెండెంట్ ఎల్.నరసింహారావు పాల్గొన్నారు.

గొడౌన్లను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేయాలి

ఎన్నికల సామగ్రిని భద్రపర్చేందుకు గొడౌన్లను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఎన్నికల సామగ్రిని భద్రపరిచే అంశాలపై ఆమె సంబంధిత అధికారులతో సమీక్షించారు. స్థానిక రిలయన్స్ పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న సిడబ్ల్యుసి గొడౌన్‌ను ఎన్నికల సామగ్రి భద్రపర్చేందుకు ఎంపిక చేశామన్నారు. గొడౌన్‌లో పూర్తిస్థాయిలో చెదల మందును స్ప్రే చేయించాలని సూచించారు. లోపలికి ప్రవేశం, నిష్క్రమణకు అనుగుణంగా పటిష్టమైన షట్టర్లు, ఇనుప గేట్ల ఏర్పాటు, లోపల ఎల్ఇడి లైట్లు, గ్రిడ్డింగ్, గ్యాంగ్ వే తయారు చేయించడం, అవసరమైన విద్యుద్దీకరణ పనులు, ఫ్యాన్లు, ఫైర్ సేఫ్టీ, సీసీ కెమెరాలు ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన ఇవిఎంలు ఇప్పటికే ఏలూరు జిల్లాలో భద్రపర్చారని, సాధ్యమైనంత త్వరగా గొడౌన్ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. పనులు పూర్తికాగానే ఏలూరులో భద్రపర్చిన ఇవిఎంలు తదితర ఎన్నికల సామగ్రిని భీమవరంలో ఏర్పాటు చేసిన గొడౌన్‌కు తరలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజినీర్ పి.త్రినాధరావు, జిల్లా ఆర్అండ్‌బి అధికారి ఎల్.లోకేశ్వర్, జిల్లా అగ్నిమాపక దళ అధికారి బి.శ్రీనివాసరావు, విద్యుత్ శాఖాధికారి ఖాన్, జిల్లా సర్వే అధికారి జాషువా, అసిస్టెంట్ టౌన్ ప్లానర్ గౌర్, ఎన్నికల సూపరింటెండెంట్ ఎల్.నరసింహారావు పాల్గొన్నారు.

కెఎంఆర్ సీఫుడ్స్ ప్రారంభోత్సవం



రిబ్బన్ కట్ చేస్తున్న కొయ్యే మోషేన్‌రాజు

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరంలో కెఎంఆర్ సీఫుడ్స్ కంపెనీని శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కంపెనీ వ్యాపారంలో ముందంజలో సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కొయ్యే మోషేనురాజు కుమారుడు కొయ్యే సుందర్‌రాజు, పండిత మెల్కీ సెదే, భాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - పాలకోడేరు

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోపాటు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని డిఎంహెచ్ఒ డాక్టర్ మహేశ్వరరావు అన్నారు. ఆయన గురువారం పాలకోడేరు పిహెచ్‌సితోపాటు ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో వసతులు, పరిశుభ్రత తదితర విషయాలు పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డిఎంహెచ్ఒ వెంట పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ సిహెచ్‌వి.రంగంనాయుడు, సిహెచ్‌వి.సత్యనారాయణ, పిహెచ్ఎన్.కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నివాసయోగ్యం కాని ఇళ్ల స్థలాలు మాకొద్దు

జగనన్న సురక్షలో గొరగనమూడి లబ్ధిదారుల మొర

ప్రజాశక్తి - పాలకోడేరు

నివాసయోగ్యం కాని ఇళ్ల స్థలాలు మాకొద్దు బాబోయ్ అని జగనన్న ఇళ్ల స్థలాల లబ్ధిదారులు అధికారులకు మొరపెట్టుకున్న ఘటన గొరగనమూడిలో గురువారం చోటుచేసుకుంది. గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సర్పంచి గొట్టుముక్కల వెంకట శివరామరాజు (శివాజీ రాజు) అధ్యక్షతన నిర్వహించారు. గతంలో గొరగనమూడి, పెన్నాడకు చెందిన లబ్ధిదారులకు శివారు ప్రాంతంలో ఉన్న పంట భూములు 4.92 ఎకరాల్లో 195 మందికి ఇళ్ల స్థలాల కింద కేటాయించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులు జగనన్న సురక్ష కార్యక్రమంలో లేఅవుట్ సమస్యలను విన్నవించారు. వెళ్లేందుకు దారి లేదని, అక్కడికి వెళ్లాలంటే చాలా వ్యయంతో కూడుకున్నదని అన్నారు. ఆ స్థలాలు మాకు వద్దని మహిళలు తేల్చిచెప్పారు. దీనిపై తహశీల్దార్ షేక్ హుస్సేన్, సర్పంచి శివాజీరాజు మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు ఇచ్చిన భూమి కోర్టులో ఉందని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అనంతరం అర్హులకు ధ్రువపత్రాలు అందించారు. విస్సాకోడేరులో సర్పంచి బొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జగనన్న సురక్షను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మురళీగంగాధర్, ఆర్ఐ నాగభూషణరావు, వ్యవసాయాధికారి నారాయణరావు, గ్రామ కార్యదర్శులు పోలయ్య, జార్జ్ ప్రసాద్, మాజీ సర్పంచులు పెనుమత్స శ్రీనివాస్‌రాజు, దుండి అశోక్‌బాబు, సొసైటీ ఛైర్మన్ గడ్డం జోషి, మాజీ ఛైర్మన్ సామంతపూడి మార్రాజు, ఉప సర్పంచి కందుల నాగరాజు, గృహసారథుల మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ పాల్గొన్నారు.



ధ్రువపత్రాలు అందిస్తున్న సర్పంచి శివాజీరాజు

మొగల్తూరులో వర్షం


ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలో గురువారం తెల్లవారుజామున భారీ వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపై నీరు నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పాలకొల్లు ఎంఇఒగా గుమ్మళ్ల వీరాస్వామి

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మండల విద్యాశాఖాధికారిగా గుమ్మళ్ల వీరాస్వామి గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఆయన నరసాపురం గర్ల్స్ హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ పాలకొల్లు ఎంఇఒ-1గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందించారు. పాలకొల్లు మండలంలో విద్య ప్రమాణాలు పెంచడానికి తన వంతు కృషి చేస్తానని వీరాస్వామి చెప్పారు.


బాధ్యతలు చేపడుతున్న యునైటెడ్ కాపు క్లబ్ సభ్యులు

యునైటెడ్ కాపు క్లబ్ అధ్యక్షునిగా ఆంజనేయులు

పాలకొల్లు :యునైటెడ్ కాపు క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గాది ఆంజనేయులు యడ్లబజార్ సెంటర్లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సెక్రటరీగా పస్యావుల రవి, కోశాధికారిగా వినుకొండ శేషాద్రి బాధ్యతలు చేపట్టారు. వారిని ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ కరస్పాండెంట్ మద్దాల వాసు, గవర్నర్ ముచ్చర్ల సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు పెనుమాక రామ్మోహన్, కార్యదర్శి జక్కంపూడి మదన్, కోశాధికారి కానూరి ప్రభాకర్, పోకల రాము పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

జనాభా పెరుగుదలపై అవగాహనుండాలి

భీమవరంరూరల్ :ప్రజలందరూ జనాభా పెరుగుదలపై అవగాహన కలిగి ఉండాలని, కుటుంబ నియంత్రణపై ఎన్ఎస్ఎస్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కెజిఆర్ఎల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ.శ్రీరామచంద్రమూర్తి అన్నారు. గురువారం శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో కెజిఆర్ఎల్ కళాశాల విద్యార్థులతో కుటుంబ నియంత్రణపై ర్యాలీ, జనాభా నియంత్రణపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో ర్యాలీ చేపట్టామని, డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీల్లో 63 మంది విద్యార్థులు పాల్గొన్నారని, 18న జరిగే ముగింపు వేడుకల్లో విజేతలకు ప్రభుత్వ వైద్య అధికారుల సమక్షంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పి.జ్యోతి, సత్యనారాయణ, హెచ్ఒడి ఛాయా, నాచు శ్రీవల్లి అధ్యాపకులు పాల్గొన్నారు.

డిఎన్ఆర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

భీమవరం రూరల్:డిఎన్ఆర్ కళాశాల, భీమవరం, లైబ్రరీ ఆవరణలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపల్ సిహెచ్‌జె.సోమరాజు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకట నరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) మాట్లాడుతూ ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆశ్రం హాస్పటల్స్, ఏలూరు వారి సౌజన్యంతో డిఎన్ఆర్ కళాశాల లైబ్రరీ హాల్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ గోకరాజు పాండు రంగరాజు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజీ, డెర్మటాలజీ, ఎండ్రోక్రినాలజీ, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసన్, కంటి సంబంధిత వ్యాధులు, కాటరాక్ట్ సర్జరీ, చెవి, ముక్కు, గొంతు, ఆర్థోపెటిక్, థైరాయిడ్ మొదలగు స్పెషలైజేషన్స్‌లో ఉచిత వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పిరామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా మందులు అంజేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా అవసరమైన వారికి ఉచితంగా జనరల్ సర్జరీలు, ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు.

ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం అమ్మకాలు : జెసి

భీమవరం :నిర్దేశించిన ధరలకే ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం అమ్మకాలను శుక్రవారం నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్‌సుందర్ రెడ్డి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జెసి ప్రత్యేక కౌంటర్ల ద్వారా బియ్యం అమ్మకాలపై సివిల్ సప్లై అధికారులు, ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, హోల్‌సేల్ బియ్యం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు బహిరంగ మార్కెట్లో సామాన్యుడికి బియ్యం ధరలను అందుబాటులో తెచ్చేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో బియ్యం ధరలను నిర్ధారించి తొలి విడతగా జిల్లాలోని పది మండలాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి బియ్యం అమ్మకాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని మూడు రైతు బజార్లలో, ఏడు మండల ప్రధాన కేంద్రాల్లో శుక్రవారం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, హోల్‌సేల్ బియ్యం వ్యాపారస్తులతో బియ్యం రేట్లపై జెసి చర్చల అనంతరం సాధారణ రకం కిలో రూ.34, ఫైన్ రకం రూ.40, సూపర్ ఫ్యాన్ రకం రూ.46 ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిఎస్ఒ కుమారి, ఎన్.సరోజ పాల్గొన్నారు.

నేరాలు.. ఘోరాలు..

25 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

మొగల్తూరు:మొగల్తూరులో 216 జాతీయ రహదారి గుండా అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, లారీ డ్రైవర్ పసుపులేటి కృష్ణను గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు. బియ్యం యజమాని గొట్టపు రమేష్‌బాబుపై కేసు నమోదు చేశామని తెలిపారు. గురువారం తెల్లవారుజామున కృష్ణాజిల్లా పామర్రు నుంచి తూర్పుగోదావరి జిల్లా కాకినాడ పోర్ట్‌కు లారీపై బియ్యం తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు అధికారులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 25 టన్నుల బియ్యంలోడుతో వెళ్తున్న లారీని నిలుపుదల చేసి పత్రాలను పరిశీలించారు. అవి నకిలీవని తేలడంతో లారీని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ తనిఖీల్లో డిటి.నరేష్ బాబు, ఆర్ఐ శిరీష, విఆర్ఒ వెంకటలక్ష్మి ఉన్నారు.

మద్యం విక్రేతలు అరెస్టు

తాడేపల్లిగూడెం:అక్రమంగా మద్యం రవాణా చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్మెంట్ బ్యూరో సిఐ బి.సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వారికి వచ్చిన సమాచారంతో అసిస్టెంట్ ఎన్ఫోర్మెంట్ సూపరింటెండెంట్ (భీమవరం) సి.భార్గవ్ ఆధ్వర్యంలో గురువారం పెదతాడేపల్లి మేకల మార్కెట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గోవా నుంచి భీమవరానికి అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న ఖమ్మం జిల్లా అశ్వారావుపేటకు చెందిన సుంకర నాగరాజు, ఎం.సునీల్ వర్మ, రాజనాల గంగాధర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరివద్ద నుంచి 3312 మద్యం బాటిళ్లను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ కె.శ్రీనివాస్‌బాబు, హెడ్ కానిస్టేబుల్స్ పురుషోత్తం, నార సింహాచార్లు, కానిస్టేబుల్ సూర్యప్రకాష్‌రావు పాల్గొన్నారు.

వ్యక్తిని బలిగొన్న వాట్సాప్ చాట్

ఆచంట: ఓ మత బోధకుడి చేష్టలకు ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. ఆచంట మండలం కొడమంచిలి పంచాయతీ పరిధి టి.మెరకకు చెందిన కుసుమ వెంకటేశ్వరరావు (42) వ్యవసాయ కూలీ. అతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరరావు భార్య కొన్నేళ్లుగా జీవనోపాధి నిమిత్తం దుబాయ్‌లో ఉంటోంది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన మత బోధకుడు శామ్యూల్ మోరి మృతుడి భార్యకు తరచూ వాట్సాప్ ద్వారా అసభ్యకర మెసేజ్‌లు పెడుతున్నాడు. ఈ విషయం తెలిసిన వెంకటేశ్వరరావు తన తండ్రి ఆంజనేయులుకు చెప్పాడు. ఆపై వారు ఇరువురు తన భార్య బంధువులైన నేరేడుమిల్లి పెద్దబ్బులు, చిన్నబ్బులు, శివ, శ్రీనును వాట్సాప్ ఛాటింగ్‌పై నిలదీశారు. అయితే తమ అమ్మాయి అటువంటిది కాదని, అల్లరి చేస్తావా అంటూ వారు వెంకటేశ్వరరావుతో గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన వెంకటేశ్వరరావు బుధవారం మధ్యాహ్నం పొలంలో పురుగులమందు తాగాడు. ఇది గమనించిన గ్రామస్తులు హుటాహుటీన ఆచంట సిహెచ్‌సికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం 108లో తణుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే వెంకటేశ్వరావు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు బంధువులు తెలిపారు. దీంతో మతబోధకుడు, మృతుని భార్య బంధువులు నేరేడుమిల్లి పెద్దబ్బులు, చిన్నబ్బులు, శివ, శ్రీనుపై పాస్టర్‌కు అద్దెకిచ్చిన పొలుమూరి వెంకట్రావుపై మృతుడి తండ్రి ఆచంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కె.రాజకుమార్ తెలిపారు.

వామ్మో..ఈ రోడ్డా..!

అధ్వానంగా పెనుమంచిలి, వర్ధనపు గరువు రహదారి
ప్రజల అవస్థలు

ప్రజాశక్తి - ఆచంట

మండలంలో కురుస్తున్న వర్షాలకు పెనుమంచిలి పంచాయతీ పరిధి వర్ధనపు గురువు, రొక్కాల గురువు రహదారి నడవడానికి వీల్లేకుండా అధ్వానంగా తయారైంది. దీంతో ఆయా ప్రాంత ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేకపోవడంతో తరచూ ప్రమాదాలకు గురవుతూనే ఈ రోడ్డుపై రాకపోకలు సాగిస్తూ కాలం గడుపుతున్నారని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ ఇటీవల ఆవేదన వ్యక్తం చేశారు. వర్షానికి రహదారి పూర్తిగా బురదమయంగా తయారైందని, నడవడానికి వీల్లేకుండా ఉందని, పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వాపోయారు. తక్షణం ఆచంట నియోజకవర్గ ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు, అధికారులు స్పందించి దళితవాడల్లోని రహదారులకు నిధులు కేటాయించి నిర్మాణాలు చేపట్టాలని లేనిపక్షంలో దళితులను సమీకరించి ధర్నా చేస్తామని హెచ్చరించారు.


అధ్వానంగా ఉన్న పెనుమంచిలి, వర్ధనపు గరువు రహదారి

జగనన్న సురక్ష ఉపయోగకరం : ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

పట్టణంలోని 16వ వార్డు జువ్వలపాలెం శ్రీదేవి పుంతవాసులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. స్థానిక 16, 17, 18 వార్డుల్లో గురువారం జరిగిన జగనన్న సురక్ష శిబిరాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా 16వ వార్డు సచివాలయంలో ఆయన మాట్లాడుతూ జువ్వలపాలెం శ్రీదేవి పుంతవాసులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు అక్కడి నుంచి పెంటపాడు, తాడేపల్లిగూడెం తహశీల్దార్లతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రానికి శ్రీదేవి పుంతలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న వారందరికీ పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో దూర దృష్టితో జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలన్నదే లక్ష్యమన్నారు. అనంతరం వివిధ రకాల ధ్రువపత్రాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ స్పెషలాఫీసర్ దాసరి సావిత్రి, మున్సిపల్ కమిషనర్ అనపర్తి శామ్యూల్, మున్సిపల్ ఇంజినీర్ డి.మురళీకృష్ణ, వైసిపి పట్టణ అధ్యక్షులు గుండుబోగుల నాగు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కర్రి భాస్కరరావు పాల్గొన్నారు.


తాడేపల్లిగూడెం : మహిళకు ధ్రువపత్రం అందజేస్తున్న మంత్రి కొట్టు

కాళ్ల:జగనన్న సురక్ష కార్యక్రమం అర్హులకు ఉపయోగకరమని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు అన్నారు. జువ్వలపాలెం, సీసలి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన కుల, ఆదాయ, నివాస, అడంగళ్, పింఛన్, రేషన్‌కార్డు, వితంతు, కుటుంబ సభ్యుల పేర్లు విభజన, ఆధార్‌లింక్, కౌలురైతులకు సిసిఆర్‌సి కార్డులు తదితర ధ్రువీకరణ పత్రాలను ఎలాంటి సర్వీసు ఛార్జీలు లేకుండా ఉచితంగా ఈ కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి కె.కిషోర్ కుమార్, తహశీల్దార్ టిఎ.కృష్ణారావు, జెడ్‌పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, జువ్వలపాలెం గ్రామ సర్పంచి మీసాల రమణ, ఎంపిపి శిరీష విశ్వనాథరాజు, సీసలి సర్పంచి బిళ్లకుర్తి ధనలక్ష్మి, ఉప సర్పంచులు కఠారి లక్ష్మీపతిరాజు, బాతు మాణిక్యాలరావు, గణేశ్న రాంబాబు, రుద్రరాజు రామకృష్ణంరాజు, ముదుండి సురేష్ రాజు పాల్గొన్నారు.

పెనుమంట్ర:సోమరాజు ఇల్లింద్రపర్రులోని ఓటర్లే గత ఎన్నికల్లో పితాని సత్యనారాయణకు ఓట్లు వేశారని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు తెలిపారు. గురువారం సోమరాజు ఇల్లింద్రపర్రు, మల్లిపూడి గ్రామాల్లో జగనన్న సురక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వసుం సూర్యనారాయణ, ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు రెడ్డి), జెడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, తహశీల్దార్ దండు అశోక్ వర్మ పాల్గొన్నారు.

పోడూరు : ఇచ్చిన మాట నిలబెట్టుకునే ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మండలంలోని కవిటం-1, పండిత విల్లూరు గ్రామ సచివాలయాల పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు కొత్తగా మంజూరైన ధ్రువపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ చరిత్రలోనే రికార్డు స్థాయిలో వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి గుంటూరు పెద్దిరాజు, ఎంపిపి సుమంగళిసాగర్, తహశీల్దార్ ఆర్‌వి.కృష్ణారావు, ఎంపిడిఒ డి.సుహాసిని, సర్పంచులు పాల్గొన్నారు.

వీరవాసరం :గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంటి వద్దకే ధ్రువపత్రాలు అందజేస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని భీమవరం ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వీరవాసరం, రాయకుదురులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్న వాలంటీర్లను అభినందించారు. అనంతరం ఉత్తమ సేవలందించిన వాలంటీర్లకు సర్పంచి చికిలే మంగతాయారు, పంచాయతీ కార్యదర్శి జెడివి.ప్రసాద్ ఆర్థిక సహకారంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, జెసిఎస్ మండల కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్ : లంకలకోడేరులో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు త్వరితగతిన సేవలందించే ప్రక్రియ జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి మేకా శేషుబాబు, ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, సర్పంచి చొప్పల రజిని పాల్గొన్నారు.

ఆచంట : అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజలంతా భాగస్వామ్యం కావాలని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కొడమంచిలిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం కొడమంచిలి రైతు సంఘం కార్యాలయంలో సర్పంచి సుంకర సీతారాం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఎంఎల్ఎ రంగనాథరాజు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడమంచిలిలో ఈ నాలుగు సంవత్సరాల్లో సుమారు రూ.45 కోట్లకుపైగా లబ్ధి పొందారున్నారు. పేదలకు అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జగన్నాథరావు, తహశీల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఎం.మూర్తిరాజు, పంచాయతీ కార్యదర్శి డి.నాని, విఆర్‌ఒలు శేషు, వెంకట్ రాజు పాల్గొన్నారు.

గణపవరం : అర్హులందరికీ సంక్షేమ పథకాలతోపాటు ప్రభుత్వ సేవలు అందించడం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం కొమ్మర, వల్లూరు గ్రామాల్లో జరిగిన జగనన్న సురక్ష సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. సమావేశాలకు గ్రామ సర్పంచులు కె.వెంకటరత్నం, ఎం.మురళీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడారు. అనంతరం ప్రజలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దండు వెంకట రామరాజు, తహశీల్దార్ లక్ష్మి, ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి, జెడ్‌పిటిసి దేవవరపు సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఉండి : జగనన్న సురక్షతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని మండల అభివృద్ధి అధికారి అడబాల వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరాస్వామి నాయుడు అన్నారు. ఎన్ఆర్‌పి అగ్రహారం, ఉనుదుర్రు గ్రామాల్లో ఎన్ఆర్‌పి అగ్రహారంలో గ్రామ సర్పంచి సూరవరపు కనకదుర్గ వెంకటాచార్యులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 1347 మందికి, ఉనుదుర్రు ఉపసర్పంచి మంచిగంటి హరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 984 మందికి ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు ఎండిఒ అడబాల వెంకట అప్పారావు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.వీరస్వామి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, ఎంపిటిసిలు మున్నలూరి సువర్ణలక్ష్మి శ్రీనివాస్, అల్లూరి మాధవి పాల్గొన్నారు.

యలమంచిలి : నార్నిమెరకలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అనేక సేవలందించడం జరుగుతోందన్నారు. అనంతరం పలువురికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార దత్తాత్రేయ వర్మ, ఎంపిపి రావూరి వెంకట రమణ బుజ్జి, యూత్ అధ్యక్షులు స్టాలిన్ పాల్గొన్నారు.

భీమవరం : జగనన్న సురక్షలో ఎక్కువ సర్వీసులు అందజేయడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ జగనన్న సురక్ష కార్యక్రమంపై సబ్‌కలెక్టర్, ఆర్‌డిఒలు, ఎంపిడిఒలు, తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారులు ఈ కార్యక్రమంపై దృష్టి పెట్టాలన్నారు. అత్యధికంగా సర్వీస్ రిక్వెస్టులను తణుకు రూరల్ మండలం 12 వేలు, తాడేపల్లిగూడెం 10 వేలు, నరసాపురం 9,500, తర్వాత స్థానంలో భీమవరం రూరల్ 9,100 చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, డిఎల్‌డిఒ అప్పారావు పాల్గొన్నారు.

పెనుగొండ : పేదల సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. సిద్ధాంతం, దొంగరావిపాలెంలో జగనన్న సురక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్.గురుమూర్తిరెడ్డి, ఎండిఒ శ్రీనివాస్ దొర, విఆర్‌ఒ ఏ న ం బా బ ం పాల్గొన్నారు.


కాళ్ల : దరఖాస్తుదారులకు పత్రాలు అందిస్తున్న డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు

ప్రాపంచిక విషయాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం పిఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో ప్రపంచ ఎడమ చేతి వాటం దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ప్రతిభ పాటవాలు ప్రాపంచిక విషయాలపై పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎం.సుధారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ప్రతి గురువారమూ ప్రతిభ పోటీలను నిర్వహించడం శుభపరిణామం అన్నారు. అలవాట్ల విషయంలో మానవునిలో అనేక రకాలు ఉంటారని, ఎడమ చేతి వాటం కూడా ఒక అలవాటు అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా ప్రాపంచిక విషయాలపై అవగాహన కోసం ప్రతి గురువారం పట్టణంలోని అన్ని పాఠశాలలో ఒక్కొక్క అంశంపై పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహాలక్ష్మి పాల్గొన్నారు.

విద్యావేత్త బిఎస్ రావు మృతి బాధాకరం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

సుమారు 36 సంవత్సరాల క్రితం విద్యారంగంలో అడుగుపెట్టి అలుపెరగని పోరాటం చేసిన పోరాట యోధుడు చైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ బొప్పన సత్యనారాయణరావు (బిఎస్ రావు) మృతి చెందడం బాధాకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ అన్నారు. గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్‌గా ఎన్నో సేవలందించి, విద్యావేత్తగా చిరస్మరణీయంగా అందరి మనసులో ఉంటారని తెలిపారు. పాఠశాల డీన్ నాగార్జున మాట్లాడుతూ విద్యావేత్తగా కోట్లాది మందికి విద్యాదానం చేశారన్నారు. అనంతరం సిబ్బంది బిఎస్.రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్యాచ్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ, ప్రయిమరీ ఇన్‌ఛార్జి శ్రీలక్ష్మి, ప్రీ ప్రయిమరీ ఇన్‌ఛార్జి స్వరూప పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటికి ముగ్గురు బివిఆర్ఎం విద్యార్థినుల ఎంపిక

ప్రజాశక్తి - పాలకొల్లు

బివిఆర్ఎం గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థినులు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో ఆయా విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఆర్ నేహా తరంగిణి నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపిక కాగా,కె సుప్రియ,బి దీక్షితా శ్రీకాకుళం ట్రిబుల్ ఐటి కి ఎంపికయ్యారు.ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం వై ప్రభాకర్ శాస్త్రిని , విద్యార్థినులను ఎం ఎల్ ఏ నిమ్మల రామానాయుడు, ఎం ఎల్ సి కవురు శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీలు మేకా శేషుబాబు,అంగర రామ్మోహన్, డిసియంయస్ మాజీ ఛైర్మన్ యడ్ల తాతాజీ,మున్సిపల్ కమిషనర్ శేషాద్రి అభినందించారు.

బాబా ఆలయంలో యాత్రికుల కిటకిట

ప్రజాశక్తి - కాళ్ల

సీసలి గ్రామంలో షిరిడీ సాయిబాబా మందిరంలో ఆషాడ మాసం ఆఖరు గురువారం కావడంతో యాత్రికుల తాకిడి పెరిగింది. ఈ సందర్భంగా యాత్రికులు అధిక సంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకున్నారు. మందిరంలో ఏకాదశిని పురస్కరించుకుని భగవద్గీత 18 అధ్యాయాలు పారాయణం చేశారు. అనంతరం దాతల సహకారంతో అఖండ అన్న సమారాధన జరిగింది. కార్యక్రమాలను ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ తోరం అనంతలక్ష్మి, సత్యవతి దేవి పర్యవేక్షించారు.

గౌ॥ 2వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి కోర్టు, కోనసీమ జిల్లా, అమలాపురం
I.A. No. 380/2022 in A.S.S.R. No. 70/2021

Between:
ఇసుకపూడి నాగేశ్వరరావు -పిటిషనర్/ అప్పీలెంటు
AND
ఇసుకపూడి నాగ సత్యనారాయణ, S/o. పుల్లయ్య, Employee (Retd.), మోర్త, 12th Ward, ఇరగవరం కాలనీ, పాత టౌన్, తణుకు, ప॥గో॥జిల్లా. -2వ రెస్పాండెంటు

నోటీసు

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పైన చెప్పిన పిటిషనర్ సదరు కోర్టు వారి ముందు I.A. No. 380/2022 పిటిషన్ దాఖలు చేసి, దానిపై మీ ఆక్షేపణలు కొరకు ఎన్నిసార్లు సదరు 2వ రెస్పాండెంటుకు నోటీసులు పంపినను అందుకొనక త్రిప్పివేయుచున్నారు. అందువలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం నోటీసు అమలు నిమిత్తం **దివి. 18-7-2023న ఉదయం 10.30 ని॥లకు** మీ హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయ్యి తగు ఆక్షేపణలను తెలియచేయవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

అమలాపురం **కళా వెంకట్రావు**
ది.12-7-23 అడ్వకేటు, అమలాపురం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిలు జడ్జి, ప॥గో॥జిల్లా జిల్లా, ఏలూరు వారి కోర్టులో
IA No. 06/2023 in OS No. 163/2012

Between:
కాళ్ళకూరి మెహర్‌బాబా -పిటిషనరు/వాది
AND
శ్రీమతి పోగిరెడ్డి సుజాత, వగైరా -రెస్పాండెంట్లు

పై నంబరు దావాలో సెట్ ఎసైడ్ ది ఎబెట్‌మెంటు ఆర్డరు పిటిషనులో **రెస్పాండెంటు:6** కాళ్ళకూరి శేషు, W/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:7,** కాళ్ళకూరి రామభద్ర, S/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:8** కాళ్ళకూరి గౌతమి, D/o. లేటు దుర్గారావు, R/o. డోరు నెం. 23ఎ-6-7, C/o. గోపికృష్ణ పేపర్ పబ్లికేషన్, శంకర మఠం రోడ్డు, రామచంద్రరావుపేట, ఏలూరు అను వారలకు నోటీసులు అమలు కొరకు **ది. 08-08-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు పిటిషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
13-7-2023 సెల్: 9848483757

15, 16 తేదీల్లో ఛాంబర్స్‌లో మెగా జాబ్ మేళా

పాలకొల్లు:పాలకొల్లు ఛాంబర్స్ కళాశాలలో ఈ నెల 15, 16 తేదీల్లో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంపాక్ హెచ్ఆర్మ్ సౌజన్యంతో ఈ జాబ్‌మేళా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇంటర్, డిగ్రీ పాసైన విద్యార్థులు అర్హులని, జీతం నెలకు రూ.10 వేల నుంచి రూ.70 వేల వరకూ ఉంటుందని, వివిధ కంపెనీల్లో జాబ్‌లు ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులు పాస్ ఫొటోలు, సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.

7వ అదనపు జిల్లా కోర్టు/ ఫ్యామిలీ కోర్టు, పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
ఐ.ఎ. నెం. 946/2021
ఓ.ఎస్. నెం. 150/2016

శ్రీ బొప్పన విఠల్‌బాబు -పిటీషనర్/వాది
మరియు
ప్రతివాదులు:
శ్రీ బూరగడ్డ వెంకట సుబ్బారావు (డైడ్)
శ్రీ కుతుంబాక రాంబాబు
ప్రపోజడ్ పార్టీస్:
శ్రీమతి బూరగడ్డ సుబ్బలక్ష్మి, వగైరా -రెస్పాండెంట్లు

పై నంబరు దావా గ్రంధములో 1వ ప్రతివాది శ్రీ బూరగడ్డ వెంకట సుబ్బారావు గారు చనిపోయినందున వారి వారసులను దావాలో 3 నుండి 6 ప్రతివాదులుగా చేర్చమని కోరుతూ ఐ.ఎ. నెం. 946/2021 పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషనులో 3వ ప్రపోజడ్ పార్టీ అయిన శ్రీ బూరగడ్డ ఎల్.వి.కె.కృష్ణమోహన్ గారికి నోటీసు నిమిత్తం **ది. 18-7-2023వ తేదీ వాయిదా అయి వున్నది.** సదరు కృష్ణమోహన్ గారు పై తేదీ **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల వారిని ఎక్సుపార్టీ చేసి, వారి పరోక్షమున పిటీషను తీర్మానించబడును.

ఏలూరు **ఎస్.వి.ఆర్.గాంధీ**
తేదీ:13-7-2023 పిటిషనరు తరపు అడ్వకేట్

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిలు జడ్జి, ప॥గో॥జిల్లా జిల్లా, ఏలూరు వారి కోర్టులో
I A No. 07/2023 in OS No. 163/2012

Between:
కాళ్ళకూరి మెహర్‌బాబా -పిటీషనరు/వాది
AND
శ్రీమతి పోగిరెడ్డి సుజాత, వగైరా -రెస్పాండెంట్లు

పై నంబరు దావాలో L.R. పిటిషనులో **రెస్పాండెంటు:6** కాళ్ళకూరి శేషు, W/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:7,** కాళ్ళకూరి రామభద్ర, S/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:8** కాళ్ళకూరి గౌతమి, D/o. లేటు దుర్గారావు, R/o. డోరు నెం. 23ఎ-6-7, C/o. గోపికృష్ణ పేపర్ పబ్లికేషన్, శంకర మఠం రోడ్డు, రామచంద్రరావుపేట, ఏలూరు అను వారలకు నోటీసులు అమలు కొరకు **ది. 08-08-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు పిటిషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
13-7-2023 సెల్: 9848483757

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిలు జడ్జి, ప॥గో॥జిల్లా జిల్లా, ఏలూరు వారి కోర్టులో
IA No. 05/2023 in OS No. 163/2012

Between:
కాళ్ళకూరి మెహర్‌బాబా -పిటీషనరు/వాది
AND
శ్రీమతి పోగిరెడ్డి సుజాత, వగైరా -రెస్పాండెంట్లు

పై నంబరు దావాలో అండర్ సెక్షన్ 5 ఆఫ్ లిమిటేషన్ యాక్టు పిటిషనులో **రెస్పాండెంటు:6** కాళ్ళకూరి శేషు, W/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:7,** కాళ్ళకూరి రామభద్ర, S/o. లేటు దుర్గారావు, **రెస్పాండెంటు:8** కాళ్ళకూరి గౌతమి, D/o. లేటు దుర్గారావు, R/o. డోరు నెం. 23ఎ-6-7, C/o. గోపికృష్ణ పేపర్ పబ్లికేషన్, శంకర మఠం రోడ్డు, రామచంద్రరావుపేట, ఏలూరు అను వారలకు నోటీసులు అమలు కొరకు **ది. 08-08-2023వ తేదీకి వాయిదా అయి వున్నది. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమందు పిటిషను సంగతులు తీర్మానించెదరు.

కందుల కృష్ణమోహన్
ఏలూరు అడ్వకేట్, ఏలూరు
13-7-2023 సెల్: 9848483757

HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI
CMA SR No. 16175 of 2011

Between:
The National Insurance Company Limited, Rep. by its Divisional Manager, Vijayawada ...Appellant
AND
Kodeboina Srinivasa Rao and another ..... Respondents

To
1.Kodeboina Srinivasa Rao, S/0. Saibabu, Driver of lorry No. AP-16X-9759, R/o. Viduth Nagar, Eluru. ... **Respondent No.1**
2.G.Varalakshmi, W/o.Subrahmaneswara Rao, Owner of lorry No.AP-16X-9759, R/o.41-1-110, Harinadhapuram, Vijayawada. ... **Respondent No.2**

Please take notice that the Appellant has filed the above appeal before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi against you and another challenging the order dated 30.11.2006 in WC No.65 of 2005 on the file of the Commissioner for Workmen's Compensation & Assistant Commissioner of Labour at Eluru and the said appeal is posted to 07-08-2023 for your appearance before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravathi at 10.30 A.M. personally or through your counsel failing which, the matter will be decided as per law.

(BY ORDER OF THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATHI)

A.JAYANTHI
G.SATYA PRASAD
Advocates
A-505, 'ELITE LX Apartments' Block-A, D.No.52-3-2A/4
Road No.3, NTR Colony
Behind St. John's School, Gunadala, VIJAYAWADA-520 008
Cell : 99496 35252, 98661 91261
Email: ajayanthi505@gmail.com